# పెద్దమ్మ

రచన :
శ్రీ సియారామ శరణగుప్త.

ఆరోజు చాల పెందలకడనే శ్యామూ నిద్ర నుండి మేల్కొన్నప్పుడు యిల్లంతటనూ కోలాహాలం చెలరేగివుండటం చూశాడు. వాడి పెద్దమ్మ, ఉమ ఒక కంబళిపై గుడ్డ కప్పుకుని పడుకుని వుంది, ఇంట్లోవాళ్లందరూ ఆవిడను చుట్టుముట్టి చాల కరుణపూరిత స్వరంతో ఏడుస్తూ వున్నారు.

వాళ్లు శ్మశానానికి తీసుకపోవడానికి ఉమను లేవనెత్తినప్పుడు శ్యామూ చాల అల్లరి పెట్టాడు. వాళ్ళచేతులనుండి తప్పించుకుని వాడు ఉమ మీద పడ్డాడు. 'పెద్దమ్మ నిద్దర పోతుంది. ఆమెను ఎత్తుకుని యిలా ఎక్కడకు పట్టుకపోతున్నారు? నేను తీసుకపోనివ్వను' అని వాడన్నాడు.

అతి కష్టంతో వాళ్ళు వాడిని తొలగించ గలిగారు. పెద్దమ్మయొక్క దహన సంస్కారాలలో కూడ వాడు వెళ్ళలేకపోయాడు. ఒక దాసీది వాడి కనేకవిధాల నచ్చజెప్పి యింటి వద్దనే ఆపి వుంచగలిగింది.

వాడి పెద్దమ్మ ఆమె మామగారి యింటికి వెళ్లిందని వాడి పెద్దవాళ్ళు నమ్మకం కలిగించి నప్పటికీ కూడ, అసత్యావరణలో సత్యం చాల కాలంవరకూ దాగలేకపోయింది. చుట్టుప్రక్కలుండే మిగతా అమాయకమైన కుర్రాళ్ళ నోటివెంట అది తెలియనే తెలిసింది. వాడి పెద్దమ్మ ఎక్కడికో కాదు, పైన రాముడి వద్దకు వెళ్లిందనేవిషయం ఆతనివద్ద దాగివుండి లేకపోయింది. పెద్దమ్మగురించి ఎన్నో రోజుల వరకూ నిరంతరం ఏడుస్తూ వుండటంచేత అతని రోదన క్రమంగా శాంతించింది. కాని విచారం శాంతించలేదు. ఎల్లా అ... తేనే అనేకసంవత్సరాల అనంతరం భూమిపైనుండే నీరంతా రెండుమూడు రోజుల్లోనే మాయమైపోయినా, దాని ఆర్ద్రిత భూమిలోపల చాల దినాలవరకు స్థిరంగా వుంటుందో అల్లాగే వాడి శోకం వాడి అంతస్థలంలోనే గూడుకట్టకపోయింది. వాడు తరచుగా ఒంటరిగా కూర్చుని శూన్యమైన మనస్సుతో ఆకాశంవైపు చూస్తూ వుంటాడు.

ఒకదినాన్న వాడు పైన ఎగిరే ఒక గాలి పడగ చూశాడు. ఏమి ఆలోచించి వాడి హృదయం అకస్మాత్తుగా వికసించిందో తెలియదు. విశ్వేశ్వర్ వద్దకువెళ్ళి అన్నాడు-'పెద్దనాన్నా, నాకో గాలిపడగ యిప్పుడే తెప్పించిపెట్టు.'

భార్య మరణానంతరం విశ్వేశ్వర్ చాల అన్యమనస్కుడై వుంటున్నాడు. 'సరేలే, తెప్పిస్తాను' అని ఆయన విచారంతో పైకి వెళ్ళిపోయాడు.

శ్యామూ గాలిగెద్దకై చాల కుతూహల పడ్డాడు. వాడు తనకోరికను ఏవిధంగాను కూడ ఆపుకోలేకపోయాడు. ఒకచోట కొయ్యకు విశ్వేశ్వరుని కోటు తగిలించివుంది. అత డిటూ అటూ చూసి అక్కడొక స్టూలు నొకదాన్ని జరిపి, దానిపై నెక్కి కోటు జేబు తడిమాడు. దానిలోనుండి ఒక పావలాను తీసుకుని వాడక్కడినుండి వెంటనే పారిపోయాడు.

పనిమనిషి 'సుఖియా' కొడుకు 'భోలా' శ్యామూతో సమానమైనవయస్సుగల సహచరుడు. శ్యామూ వాడికి పావలా యిచ్చి

అన్నాడు. 'ఎవరికీ తెలియకుండా మీ అక్క చేత ఒక గాలిగద్ద, దారవుండ తెప్పించు. ఎవరికీ తెలియకుండా దీసుక రమ్మను.'

గాలిపడగ వచ్చింది. ఒక చీకటి మూలలో త్రాడు కట్టబడుతోంది. శ్యామూ మెల్లగా అన్నాడు. 'భోలా' ఎవరితోనూ చెప్పకుండా వుంటే వొకమాట చెప్పుతాను.'

భోలా తల ఆడిస్తూ అన్నాడు. 'లేదు ఎవరితోనూ చెప్పను.' శ్యామూ తన రహస్యం చెప్పాడు. 'నేనే గాలి గెద్దని పైన రాముడి దగ్గరకు పంపిస్తాను. దీన్ని పట్టుకుని పెద్దమ్మ క్రిందకి దిగుతుంది. నాకు వ్రాయటం రాదు. లేకపోతే దీనిపై పేరు వ్రాసి వుందును.'

శ్యామూ కంటె భోలా తెలివైనవాడు- 'మంచిమాటే ఆలోచించావు. కాని యిబ్బంది వొక్కటే. ఇది సన్నటి దారం. దీన్ని పట్టుకుని పెద్దమ్మ దిగలేదు. ఇది తెగిపోతుందేమోనని భయంగావుంది గాలి గెద్దకి లావుపాటి త్రాటుంటే, అంతా సరిగా వుంటుంది.'

శామూ గంభీరతను దాల్చాడు. ఈ మాట లక్షరూపాయల విలువచేసేది. కాని యిబ్బంది ఏమిటంటే లావుపాటి త్రాడు ఎలా తెప్పిం

SreeTEX SALEM
FABRICS

శ్రీ టెక్స్
చేనేత బట్టలు

* మన్నికగల చేనేత బట్టలకి శ్రీ టెక్స్ *.

* గ్యారంటీ రంగులు.
* అకర్షణీయమైన బార్డర్లు.
* సరికొత్త డిజైనులు.
* రంగు ఏమాత్రమూ తగ్గదు.
* నాణ్యముగల సరకు.
* బట్టలలో ప్రతి అంగుళమూ పరీక్షకి నిలబడును.

అతి సరసమగు ధరలు.

గృహాలంకరణలకు, డ్రాయింగ్ రూమ్‌ని ఆకర్షవంతముగా చేసేందుకు, గుమ్మాలకు, కిటికీలకు. తెరలకు, టేబిల్ క్లాత్ లకు, దిండు గలీబులకు, కారుకుషన్ కవర్లకు మొదలయిన వాటికి:—

శ్రీ టెక్స్ ఫాబ్రిక్సునే వాడండి.

దయచేసి జ్ఞాపకం వుంచుకోండి. శ్రీ టెక్స్, సేలం - 1.

: తయారు చేసినవారు :

విశ్వనాధన్ టెక్స్‌టైల్స్.,
పెన్షన్ లైన్ రోడ్
సేలం - 1.

VISWANATHAN TEXTILES.,
Pension Line Road,
SALEM-1.

చాలి? దగ్గర డబ్బులేదు. ఇంట మనిషులు తన పెద్దమ్మను నిర్దయతో తగలెట్టి వచ్చారు, ఆయన తనకై ఏమీ యివ్వరు. ఆ దినాన్న విచారం వలన చాల సేపటివరకు నిద్ర పట్ట లేదు.

మొదటిరోజులానే రెండవ రోజు వాడు విశ్వేశ్వరుని కోటునుండి ఒక రూపాయి తీశాడు. తీసుకవెళ్లి భోలాకుయిచ్చి అన్నాడు- 'చూడు బోలా! ఎవ్వరికి తెలీనివ్వకు, మంచి త్రాళ్ళు రెండు తెపించు, ఒక త్రాడయితే చాలదు. జవహర్‌తో ఒక కాగితంపై 'పెద్దమ్మ' అని వ్రాయించి వుంచుతాను. పేరు వుండే కాగితం వున్నట్టయితే గాలిగెద్ద తిన్నగా ఆమె వద్దకే చేరుకుంటుంది,'

రెండు గంటల అనంతరం ప్రఫుల్లిత మనస్సుతో శ్యామూ, బోలా చీకటిగదిలో కూర్చుని గాలిపడగకు త్రాడుకడుతూవున్నారు. శుభకార్యంలో విఘ్నంలా అకస్మాత్తుగా వుగ్రమూర్తియై విశ్వేశ్వర్ అక్కడికి వచ్చాడు. బోలాను, శ్యామూను గద్దిస్తూ అన్నారు- 'మీరు నాకోటు నుండి రూపాయి తీశారా?'



ఒకే గద్దింపుతో బోలా తొట్రుపాటు పడుతూ అన్నాడు- 'శ్యామూయే త్రాడూ గాలిపడగ తెప్పించటానికి తీశాడు.'

విశ్వేశ్వర్ శ్యామూకి రెండు లెంపకాయలు అంటించి అన్నారు- 'దొంగతనం నేర్చుకుని జైలుకి పోతావు. సరే, యివ్వాళనీకు గురించి బాగాబోధపరుస్తాను.' అని మూడు నాలుగు లెంపకాయలు కొట్టి, గాలిపడగ చించివేశారు. అప్పుడాయన త్రాళ్ళవైపు చూసి అడిగారు -'వీటి నెవరు తెప్పించారు?'

బోలా అన్నాడు - 'ఇతడే తెప్పించాడు, ఈ పతంగాన్ని పట్టుకుని, దీనిద్వారా పెద్దమ్మను రాముని వద్దనుండి దింపుతానని అంటున్నాడు.'

విశ్వేశ్వర్ ఒకక్షణంసేపు నిశ్చేష్టుడై నిలబడి పోయాడు.

ఆయన చిరిగిన గాలిపడగనుతీసి చూశారు. దానిమీద వొక కాగితం అంటించివుంది. దానిపై వ్రాసివుంది - 'పెద్దమ్మ.'


శ్రీ కృష్ణా ఐరన్ వర్క్సు
తపాలు పెట్టె నెం. 103, మధురై,
మేము కట్టడములకు కావలసిన ఇనుము సామానులను తయారు చేయుదుము. స్ప్రింగు తలుపులు, కాంపౌండు తలుపులు, క్రొత్తరకాల కిటికీలు, వెంటిలేటర్లు గ్రాదులు ఇనుము ట్రస్సులు, అద్దము కిటికీలు మొదలైన మా సామానులు ప్రసిద్ధిచెందినవి. 1925 సం॥ నుండి మునిసిపాలిటీలు, జిల్లాభోర్డులు, P. W. D. హైవేస్, పంచాయితీ బోర్డులు మొదలైన వారికి కావలసిన సామానులను తృప్తికరముగా సప్లయి చేయుచున్నాము.

టెలిగ్రామ్సు: "IRONGATES" ఫోను: 725